www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | గురు వారం, 20 అక్టోబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృథ్వీరాజు | సంపుటి - 07, సంచిక-170 | పేజీలు - 4 వెల రూ. 5/-


Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# సామాజికవర్గాలను చేరదీస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**మనుగోడు, అక్టోబర్ 19 (సమ సమాజం):** మునుగోడులో ఆయా సామాజిక వర్గాలను దగ్గరు తీసే పనిలో మంత్రి జగదీశ్ రెడ్డి బిజీగా ఉన్నారు. గ్రామాల వారిగా సామాజిక వర్గాల జాబితాను దగ్గర పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. అందరికీ అండగా ఉంటున్నామని చెప్ప ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం మనదే కనుక అందరికీ అందుబాటులో ఉంటామని హామీ ఇస్తున్నారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ టీఆర్ఎస్ ను అనూహ్యంగా వీడి బీజేపీలో చేరనుండటంతో అధికార పార్టీ కౌంటర్ ఆపరేషన్ ప్రారంభించింది. ఇప్పటికే పల్లె రవికుమార్‌తో ఎంపీపీ అయిన ఆయన భార్యను టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. నర్సయ్యగౌడ్ పార్టీ వీడిన మరుక్షణమే ఆయన సామాజికవర్గానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంకేతాన్ని పంపారు. మంత్రి జగదీష్‌రెడ్డి రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి పార్టీలో చేరికలను పెద్ద సంఖ్యలో ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే చండూరు మండలానికి చెందిన ఐదుగురు సర్పంచ్‌లు, మునుగోడు మండలం లో ఒక సర్పంచ్ బీజేపీని వీడి మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

3వ



# కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

ఎన్నికల్లో ఘన విజయం సాధించిన దళితనేత

శశిథరూర్‌పై భారీమెజార్టీతో విజయం

అభినందనలు తెలిపిన సోనియా, రాహుల్, థరూర్

కాంగ్రెస్ కార్యాలయం మందు సంబరాలు

3వ

# కర్నూలు జిల్లాలో రెండో రోజు రాహుల్ యాత్ర

వర్షం పడుతున్నా లెక్కచేయకుండా నడిచిన రాహుల్

జోడో యాత్రలో పాల్గొన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క



3వ

## దేశం నైజీరియాలో వరదల బీభత్సం

వరదల కారణంగా 600 మందికి పైగా మృత్యువాత



**న్యూఢిల్లీ,అక్టోబర్ 19 (సమ సమాజం):** ఆఫ్రికా దేశం నైజీరియాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో ఆదేశం జలమయమైంది. వరదల కారణంగా ఇప్పటివరకు 600 మందికి పైగా చనిపోయారు. ఇండ్లు కొట్టుకుపోవడం, నీట మునగడంతో దాదాపు 13 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. దశాబ్ద కాలంలో ఇలాంటి వరదలు ఎన్నడూ రాలేదని అక్కడి అధికారులు చెబుతున్నారు. అధికారులు ముందే అలెర్ట్ చేసినా.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు ఇష్టపడలేదని.. అందుకే భారీ ప్రాణనష్టం జరిగిందని నైజీరియా అధికారులు తెలిపారు. ఈ భారీ విపత్తులో దాదాపు 2 లక్షల ఇండ్లు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఆహార ఉత్పత్తి పై

3వ

## బిజెపిలో చేరిన బూర నర్సయ్య గౌడ్

పార్టీ కండువా కప్పిన కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్


కార్యక్రమంలో పాల్గొన్న తరుణ్ చుగ్, కిషన్ రెడ్డి, లక్ష్మణ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (సమ సమాజం):** మునుగోడు ఉప ఎన్నికకు ముందే టీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ బుధవారం బీజేపీలో చేరారు. ఆయన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ చేతుల మీదుగా బీజేపీ సభ్యత్వం

3వ

# రాజగోపాల్‌రెడ్డిని కట్టేసిన 'పోస్టు' చూపరులను కట్టిపడేస్తుంది



## సోషల్‌మీడియాలో వైరలౌతున్న రాజగోపాల్ పోస్టర్

- మునుగోడు గడ్డ మీదకొచ్చి గూండాగిరి చేయాలని చూస్తే చెట్టుకు కట్టేసి చెమడాలు వలుస్తం అంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- రాజగోపాల్‌రెడ్డి పై కాంగ్రెస్ శ్రేణులలో కట్టలు తెంచుకునేంతలా ఆగ్రహం
- రాజగోపాల్‌రెడ్డిని ఓడించాలని చూస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- పాత బీజేపీ క్యాడర్‌లో అసంతృప్తి సెగలు
- ఊపందుకున్న కాంగ్రెస్ క్యాడర్, అదే స్థాయిలో టీఆర్ఎస్
- మెజారిటీ కోసం తహతహలాడుతున్న టీఆర్ఎస్ పార్టీ
- కేసీఆర్ జాతీయ రాజకీయ ప్రస్థానానికి మునుగోడు నాంది
- మునుగోడులో బీజేపీ ఓడితే రాజగోపాల్‌రెడ్డి అధోగతి
- అయోమయంలో రాష్ట్ర నాయకత్వం, కేంద్ర నాయకత్వంలో గుబులు
- కేసీఆర్ దూకుడుకు అడ్డు కల్లెం వేసేందుకు బీజేపీ తీవ్ర ప్రయత్నాలు

ఏ వాడను కదిలించినా, ఏ ఊరిని కదిలించినా ఒక్కటే మాట.. "రాజగోపాల్‌రెడ్డి అమ్ముడుపోయిండు". ఇక కాంగ్రెస్ కార్యకర్తలలోనైతే కట్టలు తెంచుకునేంతలా ఆక్రోశం, ఆవేశం ముంచు కొస్తుంది. అమ్మలాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి బీజేపీలో చేరిన రాజగోపాల్‌రెడ్డిపై కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఏమైనా అంటే చెట్టుకు కట్టేసి చెమడలు వలుస్తామని పోస్టరును క్రియేట్ చేసి సోషల్‌మీడియా లో చెక్కర్లు కొట్టిస్తున్నారు మునుగోడు ప్రజలు.

## మునుగోడు ప్రజల దృష్టిలో ముద్దాయిగా నిలిచిన రాజగోపాల్‌రెడ్డి

ఈటల రాజేందర్ ఉచిత సలహాతో స్వయంకృత అపరాధాన్నిమూటకట్టుకోబోతున్నాడు రాజగోపాల్‌రెడ్డి. తన రాజకీయ సమాధిని తానే తవ్వుకుంటున్నట్లు కాంగ్రెస్ కార్యకర్తల రూపంలో కనబడుతుంది. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించుకుంటూ, వారిపై కిరాయి గుండాలను ఉసిగొల్పుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో ముఖ్య నాయకుడిగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సుపరిచితమైన వ్యక్తిగా తన రాజకీయ ప్రస్థానంలో ఏ రోజు కూడా తన నోటి వెంట భూతు మాటలు వచ్చిన దాఖలాలు లేవు. కాని గత కొన్ని రోజులుగా రాజగోపాల్‌రెడ్డి నోటికి అడ్డూ అదుపు లేకుండా నోటికి వచ్చినట్లు ప్రముఖ నాయకులను తిట్టిపడేస్తున్నారు. ఈ అసహనం వెనుక తన మదిలో ఓటమి భయం ఏర్పడినట్లు తన సన్నిహితులు చెబుతున్నారు. ప్రతీ గ్రామంలో ప్రజలు ప్రశ్నించడం, అడ్డుకోవడం బట్టి తన రాజకీయ జీవితానికి చరమగీతం పడాల్సివస్తదని ఊహించిన రాజగోపాల్‌రెడ్డి ఎలాగైనా గెలువాలనే తపనతో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**నల్లగొండ, అక్టోబరు 19 (సమ సమాజం):** రాష్ట్ర రాజకీయాలను తారుమారు చేసే ఎన్నిక మునుగోడు ఉపఎన్నిక. తెరాసా (బిఆర్ఎస్) పార్టీకి యూనిట్ టెస్టులాంటి ఎన్నిక అని పైకి చెబుతున్నా.. ఇది ప్రతిష్టాత్మకమైన ఎన్నిక అని వారికి కూడా తెలుసు. అందుకే రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు అంతా కలిసి మునుగోడు ఉపఎన్నిక గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే స్థాయిలో రాష్ట్రంలో ఉన్న బీజేపీ పార్టీ నాయకులతో పాటు కేంద్ర అధినాయకత్వం అంతా మునుగోడు ఉపఎన్నికపై దృష్టి సారించింది. ఎలాగైనా బీజేపీ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సరైన సమయంగా భావించిన బీజేపీ అధినాయకత్వం మునుగోడుపై దృష్టికేంద్రీకృతం చేసింది. ఉత్తర తెలంగాణలో కొంతవరకు బీజేపీ రానించినా దక్షిణ తెలంగాణలో బీజేపీ రానించేందుకు ఆపసోపాలు పడుతుంది. కారణం ఇక్కడి ప్రజలకు కమ్యునిస్టు భావజాలం, ప్రశ్నించే తత్వం, హేతువాదం బలంగా ఇక్కడి ప్రజలలో ఉంటుంది. అందుకే ఇక్కడి ప్రజలను బీజేపీ ప్రభుత్వం ఆకట్టుకోవడంలో విఫలమౌతుంది. సరిగ్గా ఇదే సమయంలో నల్లగొండ జిల్లాలో బలమైన నాయకులు ఎవరనే భావనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కోమటిరెడ్డి బ్రదర్స్‌పై కన్నేసింది. అప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఆర్థిక పరిస్థితులు చుట్టుముడుతున్న సందర్భం. కేసీఆర్ పై అసంతృప్తిని గ్రహించిన మోదీ, అమిత్‌షా ద్వయం కోమటిరెడ్డి బ్రదర్స్‌కు గాలం వేసింది. దక్షిణ తెలంగాణను చేజిక్కించుకోవాలంటే కోమటిరెడ్డి బ్రదర్స్‌తో సాధ్యమని భావించిన కేంద్ర హోమ్‌శాఖా మంత్రి అమిత్ షా.., అప్పటికే ఆర్థికంగా చితికిపోయిన రాజగోపాల్‌రెడ్డికి 18,000ల కోట్ల మైనింగ్ కాంట్రాక్టు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. దీనికి ఒక కండీషన్ పెట్టారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని చెప్పడంతో ససేమిరా అన్నరాజగోపాల్‌రెడ్డి ఆ తరువాత ఈటలతో చర్చించి ఒప్పుకున్నారని తెలుస్తుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఇప్పుడే అసలు సమస్య మొదలైంది.

తర్వాయి భాగం రేపటి సంచికలో..

